డ్రాగన్ ఫ్రూట్ సాగు చేస్తున్న రత్నంపేట గ్రామ యువరైతు

కౌడగాని సత్యంకు కలెక్టర్ అభినందన

క్షేత్ర సందర్శనకు రైతులను తీసుకెళ్లాలని

జిల్లా ఉద్యానవన అధికారికి ఆదేశం

రాజన్న సిరిసిల్ల , అక్టోబర్ 7 (వాయిస్ టుడే): సంప్రదాయ పంటల స్థానంలో లాభదాయక పంట డ్రాగన్ ఫ్రూట్ సాగుచేస్తూ ఇతర రైతులకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తున్న ప్రోగ్రెసివ్ యువ రైతు కౌడగాని సత్యంను జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అభినందించారు. ఫెంటాస్టిక్ జాబ్... గో హెడ్ అంటూ వెన్నుతట్టారు. శనివారం బోయినిపల్లి మండలం రత్నం పేట గ్రామానికి కౌడగాని సత్యం జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి, అదనపు కలెక్టర్ ఎన్ ఖీమ్యా నాయక్ లను సమీకృత జిల్లా కార్యాలయాయంలో కలిశారు. తమ వ్యవసాయ క్షేత్రంలో పండించిన డ్రాగన్ ఫ్రూట్ లను బహూకరించారు. ఇదే పంట వేయాలని ఎందుకు ఆలోచన వచ్చింది. డ్రాగన్ ఫ్రూట్ పంట సాగు, మార్కెటింగ్ తదితర అంశాల గురించి జిల్లా కలెక్టర్ రైతు సత్యం అని అడిగి తెలుసుకున్నారు. సాంప్రదాయక పంటల స్థానంలో వాణిజ్య పంటలను సాగుచేస్తే సాగును లాభదాయకం చేసుకోవచ్చు అనే ఉద్దేశ్యంతో వరిసాగు స్థానంలో 2021లో డిసెంబర్ లో డ్రాగన్ ఫ్రూట్ ను సాగు చేశానని సత్యం జిల్లా కలెక్టర్ కు చెప్పారు. పంట ప్రారంభం నుంచి మొదటి పంట చేతికి వచ్చే వరకూ పెట్టుబడి 8 ఎకరాలకు 70 లక్షలు ఖర్చు అయ్యిందన్నారు. ప్రభుత్వ సహాయం హెక్టార్ సాగుకు లక్ష 30 వేల చొప్పున 2 హెక్టర్లకు 2 లక్షల 60 వేల రూపాయలు అందాయన్నారు. పంట సాగు చేసిన ఏడాదికి శాంపిల్ ఫ్రూట్ వచ్చింది. ఈ ఏడాది నుంచి కమర్షియల్ గా విక్రయిస్తున్ననీ జిల్లా కలెక్టర్ తెలిపారు . హైదరాబాద్ కరీంనగర్ జగిత్యాల గోదావరిఖని పట్టణాలకు ఫ్రూట్లు విక్రయిస్తున్నాననీ అన్నారు. మొదట్లో కొన్ని బాలారిష్టాలు ఎదురైన ఇప్పుడు దిగుబడి బాగుందన్నారు. మూడు సంవత్సరాలలో పెట్టిన పెట్టుబడి పూర్తి మొత్తం తిరిగి వస్తుందని ఆ తర్వాత నుంచి 20 సంవత్సరాల పాటు లాభాలు వస్తాయని చెప్పారు. ప్రస్తుతం మార్కెట్లో కిలోపండ్ల ధర 100 నుంచి 170 వరకు హోల్ సేల్ గా తోట వద్ద విక్రయిస్తున్నట్లు తెలిపారు. డిమాండ్ కూడా బాగుందని చెప్పారు. సాగులో మెలికలు పాటిస్తే ఆశించిన దిగుబడి తో పాటు దీర్ఘకాలం సుస్థిర ఆదాయం రైతులు సొంతం చేసుకోవచ్చని తెలిపారు. శభాష్ అంటూ రైతు సత్యమును అభినందించిన జిల్లా కలెక్టర్. మిగతా రైతులకు మీరు స్ఫూర్తిగా నిలుస్తారని చెప్పారు రానున్న రోజుల్లో కూడా మరింత మందిని సంప్రదాయ పంటల స్థానంలో వాణిజ్య లాభదాయక పంటల వైపు తమ అనుభవాలను చెప్పి ప్రోత్సహించాలని తెలిపారు. జిల్లాలోని ఔత్సాహిక రైతులతో కలిసి ఉద్యానవన అధికారులు బోయినిపల్లి మండలం రత్నం పేట గ్రామానికి తీసుకెళ్లి డ్రాగన్ ఫ్రూట్ పంటను సందర్శించాలన్నారు. రైతు సత్యం అనుభవాలను మిగతా రైతులకు తెలియజేయాలన్నారు. సాధ్యమైనంత మంది ఎక్కువ రైతులు సంప్రదాయ పంటల స్థానంలో సాగు చేసేలా చైతన్యం చేయాలన్నారు. కార్యక్రమంలో జిల్లా ఉద్యానవన అధికారి జ్యోతి, జిల్లా పౌర సంబంధాల అధికారి మామిండ్ల దశరథం, తదితరులు పాల్గొన్నారు.

ముంపు గ్రామాల సమస్యల పట్ల సంపూర్ణ అవగహన ఉంది

టిఆర్ఎస్ అభ్యర్థి చల్మెడ

వేములవాడ, అక్టోబర్ 7 (వాయిస్ టుడే): ముంపు గ్రామాల నిర్వాసితుల సమస్యల పట్ల సంపూర్ణ అవగహన ఉందని, మిడ్ మానేర్ ప్రాజెక్టులో సర్వం కోల్పోయిన నిర్వాసితుల త్యాగాలు వెలకట్టలేనివని బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీ నరసింహా రావు అన్నారు. శనివారం స్థానిక ఎమ్మెల్యే రమేష్ బాబుతో కలసి వేములవాడ అర్బన్ మండలంలోని అనుపురం, శభాష్ పల్లి ఆర్ అండ్ ఆర్ కాలనీల్లో నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయతీ భవనాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో చల్మెడ మాట్లాడుతూ ఈ ప్రాంతంతో నాకు చిన్నతనం నుండే అనుబంధాలు, అనుభవవాలు ఉన్నాయని గుర్తు చేశారు. ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటీఆర్, ఎమ్మెల్యే రమేష్ బాబుల కృషితో మిడ్ మానేరు నిర్వాసితుల సమస్యలు ఇప్పటికే ఎన్నో పరిష్కారం అయ్యాయని, మళ్ళీ ఒకసారి బి.ఆర్.ఎస్ పార్టీకి అవకాశం ఇస్తే మిగిలి ఉన్న సమస్యలన్నీ పరిష్కారమవుతాయని హామీ ఇచ్చారు. ముఖ్యంగా ముంపు గ్రామాల్లోని యువకులకు ఉపాధి కల్పించాలనే ఉద్దేశ్యంతో మంత్రి కేటీఆర్ ఇప్పటికే రూ. 600కోట్లతో అమెరికా దేశ సహకారంతో చేపల పెంపకం పరిశ్రమ ఏర్పాటుకు పునాది పడిందని, దీంతో సుమారు 500మందికి ప్రత్యక్ష ఉపాధి లభిస్తుందని, రాబోయే రోజుల్లో మరిన్ని పరిశ్రమలు స్థాపించి ముంపు గ్రామాల యువకులకు ఉపాధి కల్పించాన్నదే బి.ఆర్.ఎస్ ప్రభుత్వ ధ్యేయమని అన్నారు.

మోడీ దిష్టిబొమ్మ దహనం

కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పాల్గొన్న

ఏఐసీసీ సెక్రటరీ విష్ణునాథ్ మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ గౌడ్,

జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆది శ్రీనివాస్

Oct 7, 2023 12:32:49 PM

వేములవాడ, అక్టోబర్ 7 (వాయిస్ టుడే): వేములవాడ పట్టణం అంబేద్కర్ చౌక్ లో వేములవాడ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దిష్టిబొమ్మ దహనం చేయడం జరిగింది .బీజేపీ తన అధికారిక ట్విట్టర్ ఖాతాలో ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీని రావణ్ గా చిత్రీకరించి మార్ఫింగ్ ఫోటోలు పెట్టడం లాంటి వివాదాస్పద అంశాలకు తెరలేపారు. ఈ సందర్భంగా ఏఐసిసి సెక్రెటరీ విష్ణునాథ్ మాట్లాడుతూ రాహుల్ గాంధీని కించపరిచే విధంగా బిజెపి నరేంద్ర మోడీ ఇలా చేయడం సిగ్గుచేటని ఆయన అన్నారు, ఎన్ని కుయ్యుత్తులు పండిన రాహుల్ గాంధీని కాంగ్రెస్ పార్టీని ఏమీ చేయలేరని రానున్న ఎన్నికల్లో కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాబోతుందని రాహుల్ గాంధీ ప్రధాని అవుతాడని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు వారి వెంట పట్టణ, అర్బన్, రూరల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చంద్రగిరి శ్రీనివాస్ గౌడ్, పెల్లి కనకయ్య, వకులాభరణం శ్రీనివాస్, సాగారం వెంకటస్వామి నాయకులు చిలుక రమేష్, కూరగాయల కొమరయ్య, కనికరపు రాకేష్, వస్తాది కృష్ణ, కోలాకాని రాజు, మర్రిపల్లి రాజు, నాగుల విష్ణు, నాగుల మహేష్, ఎర్రం ఆగయ్య బోనాల రమేష్ తదితరులు ఉన్నారు.

రాజన్నను దర్శించుకున్న ఏఐసీసీ సెక్రటరీ కేరళ ఎమ్మెల్యే విష్ణునాథ్

వేములవాడ, అక్టోబర్ 7 (వాయిస్ టుడే): వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామిని ఏఐసీసీ సెక్రటరీ కేరళ ఎమ్మెల్యే విష్ణు నాథ్ దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం నాగిరెడ్డి మండపంలో రాజన్న కండువా కప్పి ప్రసాదాన్ని ఆలయ సూపర్డెంట్ తిరుపతిరావు, పోసాని రాజ్ కుమార్, అందజేశారు. కరీంనగర్ మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ గౌడ్, రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆది శ్రీనివాస్ ఉన్నారు.

చెన్నూర్ తరలిన పట్టణ బి.ఆర్.ఎస్ శ్రేణులు

రామకృష్ణా పూర్, వాయిస్ టుడే,అక్టోబర్ 07: వైద్యఆరోగ్యశాఖ మంత్రి హరీష్ రావు చెన్నూరు నియోజకవర్గ కేంద్రం లో శనివారం పర్యటించిన నేపథ్యంలో రామకృష్ణాపూర్ బిఆర్ఎస్ శ్రేణులు తరలివెళ్లారు. పట్టణ ఇంచార్జ్ గాండ్ల సమ్మయ్య నేతృత్వంలో సుమారు 60 కార్లతో ర్యాలీగా వెళ్లారు. ఈ కార్యక్రమంలో బి.ఆర్.ఎస్ పట్టణ ఇంచార్జ్ గాండ్ల సమ్మయ్య, మున్సిపల్ వైస్ చైర్మన్ సాగర్ రెడ్డి, వార్డ్ కౌన్సిలర్లు,అనిల్ రావు, రెవెల్లి ఓదెలు బిఆర్ఎస్ నాయకులు సత్య పాల్,చంద్ర కిరణ్, గండి కుమార్, నందిపేట సదానందం, రాకేష్, మహేందర్,సతీష్, శేఖర్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

ఇంటిగ్రేటెడ్ మార్కెట్ నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయాలి

కమర్షియల్ వ్యాపారానికి అవకాశం కల్పించి రైతులకు అన్యాయం చేయొద్దు

సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు

నిర్మాణంలో ఉన్న వ్యాపార సముదాయాలను సందర్శించిన సిపిఐ బృందం

భద్రాద్రి కొత్తగూడెం/వాయిస్ టుడే : పట్టణంలోని రైతుబజార్లో రూ. 4కోట్ల వ్యయంతో చేపడుతున్న ఇంటిగ్రేటెడ్ మార్కెట్ నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేసి వ్యాపారులకు అప్పగించాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అధికారులను కోరారు. సిపిఐ ప్రతినిధిబృందం శనివారం ఇంటిగ్రేటెడ్ వ్యాపార సముదాయాలను సందర్శించి వ్యాపారులు ఇబ్బందులను అడిగి తెలుసుకొని నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా పలువురు వ్యాపారులు నిర్మాణంలో జరుగుతున్న లోపాలను ప్రతినిధిబృందానికి వివరించారు. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ ఇంటిగ్రేటెడ్ వ్యాపార సముదాయాల నిర్మాణం చేపడుతుండడాన్ని తాము స్వాగతిస్తున్నామని, ఐతే ఈ నిర్మాణాలు వ్యాపారుల అభీష్టం మేరకు జరగాలన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఇంటిగ్రేటెడ్ వ్యాపార సముదాయాల నిర్మాణాలకు భిన్నంగా కొత్తగూడెంలో నిర్మాణం చేపడుతున్నారని, ప్లాన్ మార్చడం వల్ల ఇబ్బందులు తలెత్తే పరిస్థితులు ఏర్పడే అవకాశం ఉందన్నారు. ఇంటిగ్రేటెడ్ మార్కెట్లో కమర్షియల్ వ్యాపారాలకు గదులు కేటాయించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని, కమర్షియల్ వ్యాపారానికి అవకాశం కల్పించే రైతులకు, ఇక్కడి కూరగాయలు, పండ్ల వ్యాపారులకు అన్యాయం జరిగే పరిస్థితి ఏర్పడుతుందని అన్నారు. ఎంతో కాలంగా ఇక్కడ వ్యాపారాలు చేసుకునే ప్రతీ వ్యాపారికి సరిపడ గదులు నిర్మించి ఎలాంటి వివాదాలు లేకుండా అప్పగించాలని, పూర్తి స్థాయిలో విద్యుత్, నీటి సదుపాయం వంటి కనీస సౌకర్యాలు కల్పించాలన్నారు. చాలాకాలంగా తాత్కాలిక షెల్టర్లలో వ్యాపారాలు చేసుకుంటూ వ్యాపారులు ఇబ్బందులు పడుతున్నారని, వీరి ఇబ్బందులు పరిగణలోకి తీసుకొని త్వరిగతిన నిర్మాణాలు పూర్తి చేయాలని కూనంనేని డిమాండ్ చేశారు. వ్యాపారుల అభిప్రాయాలు తెలుసుకున్న కూనంనేని సంబంధిత అధికారులతో ఫోన్లో మాట్లాడి నిర్మాణాల మార్పు అంశాలను వివరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె.సాబీర్ పాషా, జిల్లా నాయకులు గెద్దాడి నగేష్, నూనావత్ గోవిందు, వ్యాపారులు రాము, స్వామి, వెంకటేశ్వర్లు, దేవేందర్, మదన్లాల్ తదితరులు పాల్గొన్నారు.

ఓ రాజకీయ పార్టీ సంబరాలలో వాయు కాలుష్యము అయిన గాంధీ చౌక్

నాయకులారా మీకిది తగునా టపాకులతో వాయు కాలుష్యం

రాయికల్(వాయిస్ టుడే): ఇటీవల రాజకీయపరమైన ప్రతి కార్యక్రమంలో టపాకులు కొట్టడం ఫ్యాషన్అయిపోయింది. నాయకులు వచ్చిన, పథకాల సంబరాలైన దేనికైనా సరే ప్రతి రాజకీయ పార్టీ లు టపాకులను ప్రజల మధ్యలో రోడ్లమీద వెలిగిస్తూ వాటి శబ్దంతో సంతోషాల సంబరాలు చేసుకుంటున్నారు. మంచి బాధ్యతగల పదవుల్లో ఉండి సమాజానికి ఆదర్శంగా నిలవాల్సిన వాళ్ళు వాయు కాలుష్యానికి బాధ్యులుగా మారుతున్నారు. ఇప్పటికే ఓజోన్ పొర దెబ్బ తినడం వల్ల అనేకమైన వాతావరణ విపత్తులు సంభవిస్తున్నాయి ఇలాంటి వాయు కాలుష్యంతో ప్రజలకు మరింత ముప్పు వాటిల్లే అవకాశం ఉంది. అందుకే అన్ని పార్టీల నాయకులు వాయు కాలుష్యాన్ని నివారించే దిశగా ముందుకు సాగి ప్రజల్లో కూడా మార్పు తీసుకరావాల్సిందిగా పర్యావరణ ప్రేమికులు విజ్ఞప్తి చేస్తున్నారు.

మధ్యాహ్న భోజన కార్మికులకు మద్దతు

రాయికల్(వాయిస్ టుడే): గత పది రోజులుగా నిరవధిక సమ్మె చేస్తున్న మధ్యాహ్న భోజన కార్మికుల సమ్మె కు భారతీయ జనతా పార్టీ జిల్లా మహిళ విభాగం అధ్యక్షురాలు భాగ్యలక్ష్మి, ఆదివాసి నాయకులు ఆత్రం రవీందర్ మద్దతు ఇచ్చారు. ప్రభుత్వం వారి న్యాయమైన డిమాండ్ లు తక్షణమే తీర్చాలనిడిమాండ్ చేశారు.

బిఆర్ఎస్ పార్టీలో చేరిన గౌడ సంఘం సభ్యులు

కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన చల్మెడ

వేములవాడ, అక్టోబర్ 7 (వాయిస్ టుడే): వేములవాడ పట్టణ గౌడ సంఘం సభ్యులు బిఅర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీ నరసింహా రావు సమక్షంలో, గౌడ సంఘం పట్టణ అధ్యక్షుడు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు నెరేళ్ల శ్రీధర్, బీజేపీ సీనియర్ నాయకుడు గజ్జెల రమేష్ తో పాటు గౌడ సంఘం సభ్యులు, బిఆర్ఎస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి లక్ష్మీ నరసింహా రావు గులాబీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా గౌడ సంఘం సభ్యులు మాట్లాడుతూ కేసీఆర్, కేటీఆర్ లు చేస్తున్న అభివృద్ధిని చూసే బిఆర్ఎస్ పార్టీలో చేరుతున్నామని, రాబోయే ఎన్నికల్లో కారు గుర్తు గెలుపు కొరకు కష్టపడతామని అన్నారు. అనంతరం చల్మెడ మాట్లాడుతూ అభివృద్ధికి ఆకర్షితులై, సంక్షేమానికి సలాం అంటూ బిఆర్ఎస్ పార్టీలో చేరడం గర్వించదగ్గ విషయమని, రాబోయే రోజుల్లో గౌడ కులస్తులకు అన్ని రకాలుగా అండగా ఉంటామని, వారి సమస్యలన్నీ పరిష్కరించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ మాజీ వైస్ చైర్మన్ తీగల రవీందర్ గౌడ్, గజ్జెల శ్రీనివాస్ గౌడ్, నెరేళ్ల నారాయణ గౌడ్, పూదరి మురళి, గట్టయ్య, రవి, బైరగొని అంజయ్య, బుర్ర లక్ష్మీ రాజాం, బాలసాని మల్లేశం, తదితరులు పాల్గొన్నారు.

కానిస్టేబుల్ ఉద్యోగం పొందిన యువ ఫౌండేషన్ అభ్యర్థులను అభినందించిన జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

కానిస్టేబుల్ రాజశేఖర్ ను అభినందించిన జిల్లా ఎస్పీ

వేములవాడ, అక్టోబర్ 7 (వాయిస్ టుడే): వేములవాడ పట్టణం లోని యువ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత శిక్షణ తీసుకున్న అభ్యర్థులలో 21 మందికి తెలంగాణా పోలీస్ కానిస్టేబుల్ ఫలితాల లో వివిధ కానిస్టేబుల్ విభాగాలలో ఉద్యోగాలు వచ్చాయి. ఈ సందర్బంగా యువ ఫౌండేషన్ ద్వారా ఎంపిక అయిన అభ్యర్థులు జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ని మర్యాద పూర్వకంగా కలవటం జరిగింది ఎస్పీ గారు నూతనంగా ఎంపిక అయినా అభ్యర్థులను వీరి ఎంపిక కు వేములవాడ డి ఎస్పీ నాగేంద్ర చారీ ని మరియు అభ్యర్థుల కు శిక్షణ ఇచ్చిన వేములవాడ రూరల్ కానిస్టేబుల్ రాజశేఖర్, ఆకుల వేణు లను అభినందిస్తూ, అభ్యర్థుల కు పోలీస్ శాఖ గురించి పలు సూచనలు చేశారు.

బోనగిరి డబల్ బెడ్ రూమ్ ఇండ్ల పంపిణీ కార్యక్రమానికి టి పి సి సి డెలిగేట్ తంగళ్ళపల్లి రవికుమార్ అసంపూర్తిగా ఉన్న నిరుపేదల తరఫున డబల్ బెడ్ రూమ్ ఇండ్లు రానివారికి ఇండ్లు పంపిణీ కార్యక్రమం చేపట్టాలని అక్కడికి విచ్చేసి ప్రతిపక్ష మున్సిపల్ ప్రజా ప్రతినిధులు అక్కడికి విచ్చేయడంతో ఎమ్మెల్యే గారిని ప్రశ్నించడంతో స్థానిక కౌన్సిలర్లని నాయకులను అరెస్టు చేసి బోనగిరి రూరల్ పోలీస్ స్టేషన్ కి తరలించారు.

వాయిస్ టుడే
జనగాత్రం - మననేత్రం
హైదరాబాద్
ఆదివారం, 10 అక్టోబరు, 2023

కార్యకర్తలకు అండగా బాల్క సుమన్

రామకృష్ణా పూర్,వాయిస్ టుడే,అక్టోబర్07: చెన్నూరు నియోజక వర్గం లో బి.ఆర్.ఎస్ పార్టీ కార్యకర్తలకు బాల్క సుమన్ అండగా ఉంటారని బి.ఆర్.ఎస్ పట్టణ ఇంచార్జ్ గాండ్ల సమ్మయ్య అన్నారు.క్యాతనపల్లి మున్సిపాలిటీ 20వ వార్డుకు చెందిన పురోషోత్తం కనకరాజు ఆనారోగ్యం తో మరణించాడు. శనివారం పట్టణ ఇంచార్జ్ గాండ్ల సమ్మయ్య,స్థానిక వార్డ్ కౌన్సిలర్ అణికుమార్ లు కనక రాజు కుటుంబ సభ్యులను పరామర్శించి,బాల్క ఫౌండేషన్ తరుపున 10,000/- రూపాయల ఆర్ధికసహాయాన్ని అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్యకర్తల కష్ట,సుఖాలలో తోడు ఉండే నాయకుడు బాల్క సుమన్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ జాడి శ్రీనివాస్, మాజీ ఎం.పి.టి.సి మహేందర్,సీనియర్ నాయకులు గోపు రాజం పాల్గొన్నారు.

వ్యాధుల బారి నుండి ప్రజలను రక్షించండి.

యుద్ధ ప్రాతిపదికన మైలారంలో వైద్యశిభిరాలు ఏర్పాటు చేయాలి : సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని.

మైలారం గ్రామాన్ని సందర్శించిన నేతల బృందం

భద్రాద్రి కొత్తగూడెం 7 (వాయిస్ టుడే): లక్ష్మీదేవిపల్లి : ప్రాణాంతక వ్యాధుల భారినపడి ఇబ్బందులు పడుతున్న మైలారం గ్రామ ప్రజలను రక్షించాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు వైద్యశాఖ అధికారులను కోరారు. మైలారం సిపిఐ గ్రామ శాఖ సూచనమేరకు సిపిఐ నేతలబృందం శనివారం మైలారం గ్రామాన్ని సందర్శించి బాదిత కుటుంబాలను పరామర్శించారు. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ నీటి కాలుష్యం, పారిశుద్ధ్య సమస్యతో గ్రామ ప్రజలు కిడ్నీ, కీళ్ళ నొప్పులు, ఇతర విషజ్వరాల భారిపడుతున్నారని, పేద కుటుంబాలు ప్రైవేటు ఆస్పత్రులను ఆశ్రయించి ఆర్థికంగా నష్టపోతున్నారన్నారు. గ్రామంలో ప్రజలు వ్యాధుల భారినపడుతున్నప్పటికి వైద్య ఆరోగ్య శాఖ స్పందించకపోవడం విచారకరమన్నారు. తక్షణమే గ్రామంలో ఉచిత వైద్యశిభిరాలు ఏర్పాటు చేసి మెరుగైన వైద్యసేవలు అందించాలని, రక్షిత మంచినీటి సదుపాయం ఏర్పాటు చేయాలని, పారిశుద్యాన్ని మెరుగుపర్చాలని డిమాండ్ చేశారు. జిల్లా వైద్యశాఖ అధికారినితో ఫోన్లో మాట్లాడి యుద్ధప్రాతిపదికన వైద్యశిభిరాలు ఏర్పాటు చేయాలని కోరారు. కూనంనేని వెంట సిపిఐ జిల్లా కార్యదర్శి ఎసకె సాబీర్ పాషా, జిల్లా సమితి సభ్యులు దీటి లక్ష్మి పతి, ఉపసర్పంచ్ తేజావత్లాలు, ఎంపిటిసి కుంజ రాంబాబు, మాజీ సర్పంచ్ జనార్ధన్, నాయకులు జలీల్పాషా, కారం చిన్ని, వంక శ్రీను, బానోతు బదియా, హనుమా పాల్గొన్నారు.

పలు కుటుంబాలకు ఎంపీ నామ పరామర్శ

భద్రాద్రి కొత్తగూడెం 7 (వాయిస్ టుడే): బీఆర్ ఎస్ లోక్ సభా పక్ష నేత, ఖమ్మం ఎంపీ నామ నాగేశ్వరరావు శనివారం కొత్తగూడెం లో స్ధానిక నాయకులతో పర్యటించి, పలు కుటుంబాలను పరామర్శిం చారు. ఈ సందర్భంగా కొత్తగూడెం విద్యాసగర్ లో ఉప సర్పంచ్ లక్ష్మీ భర్త పిచ్చయ్య ఇటీవల చనిపోగా, వారి కుటుంబాన్ని నామ నాగేశ్వరరావు పరామర్శించారు. అలాగే ఎస్ కె నగర్ లో బిక్కసాని నాగేశ్వరరావు సోదరి జొన్నలగడ్డ భాగ్యమ్మ మృతి చెందగా వారి కుటుంబాన్ని కూడా పరమర్శించారు. అనంతరం ఎంజీ రోడ్ లో డాక్టర్ సీహెచ్ కృష్ణ ప్రసాద్, డాక్టర్ సుబ్బారావు మాతృమూర్తి మృతి చెందగా వారింటికెళ్ళి , మృతురాలి చిత్ర పటానికి పూల మాల వేసి, శ్రద్ధాంజలి ఘటించి, సంతాపం తెలిపారు. కుటుంబ సభ్యులను పరామర్శించి, తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. కార్యక్రమాల్లో జెట్పీ వైస్ చైర్మన్ కంచర్ల చంద్ర శేఖర్, ఎంపిపి శాంతి, కొట్టి వెంకటేశ్వర్లు, టెలికాం సలహా మండలి సభ్యులు కృష్ణ, సురేష్ గౌడ్,కొదురుపాక రాజేందర్ ప్రసాద్, లగడపాటి రమేష్, జగన్, పాల్గొన్నారు.

క్రీడాకారులకు కేసీఆర్ క్రీడా కిట్టులను అందజేత

కామారెడ్డి / జుక్కల్, అక్టోబర్ 7 (వాయిస్ టుడే ప్రతినిధి): జుక్కల్ నియోజకవర్గం పిట్లం మండలం లోని కోమటి చెరువు గ్రామంలో శనివారం రోజు తెలంగాణ ప్రభుత్వం ప్రతి పల్లె గ్రామాల నుంచి క్రీడాకారులను పెంపొందించుటకు పల్లె గ్రామీణ ప్రాంతాలలో ప్రతి గ్రామ పంచాయతీకి యువ క్రీడాకారులకు తయారు చేయుటకు కెసిఆర్ క్రీడా కిట్టులను అందజేస్తుంది అందులో భాగంగా ఈరోజు కోమటి చెరువు గ్రామపంచాయతీలో క్రీడాకారులకు కిట్టును అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దేవరావు, పిట్లం వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కాట్రోత్ రవీందర్ నాయక్, బిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షులు సవాయి సింగ్, వార్డు మెంబర్ గంగుబాయి సుభాష్ , బండపల్లి మాజీ ఎంపిటిసి చందులాల్, బండపల్లి మాజీ ఉపసర్పంచ్ లిబియా నాయక్, గ్రామ బిఆర్ఎస్ పార్టీ ఉపాధ్యక్షులు దేనియా నాయక్, పెద్దలు క్రీడాకారులు యువకులు, తదితరులు పాల్గొనడం జరిగింది.

ఆశా కార్యకర్తల తమ డిమాండ్ల పరిష్కారం కై రాస్తారోకో..

SRI BASAVESHWARA MEDICAL & GENERAL STORES
ఆశావర్కర్స్
నిరవధిక సమ్మె
తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్

కామారెడ్డి / జుక్కల్, అక్టోబర్ 7 (వాయిస్ టుడే ప్రతినిధి): జుక్కల్ నియోజకవర్గం బిచ్కుంద మండల కేంద్రంలోని బస్టాండ్ బిచ్కుంద బాన్సువాడ రోడ్డుపై ఆశా కార్యకర్తలు సిఐటియు ఆధ్వర్యం లో తమ న్యాయమైన డిమాండ్లను రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించాలని కోరుతూ శనివారం బిచ్కుంద మండల కేంద్రంలో సిఐటియు. జిల్లా కమిటీ సభ్యులు. సురేష్ గొండ ఆశా కార్యకర్తల రాస్తారోకో కార్యక్రమంలో పాల్గొని రాష్ట్రవ్యాప్తంగా ఆశా కార్యకర్తలు తమ న్యాయమైన డిమాండ్లపై నిరవధిక సమ్మె కొనసాగిస్తున్న సందర్భంలో రాష్ట్రవ్యాప్తంగా ప్రతి మండల కేంద్రంలో రాస్తారోకో నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది.

ఈ సందర్భంగా సురేష్ గొండ మాట్లాడుతూ... వీరికి ఫిక్స్ వేతనం ఇవ్వకుండా పారితోషికం పేరుతో తక్కువ వేతనాలు ఇస్తున్నారని అది కూడా రెగ్యులర్ గా అందించడంలో లోపం ఉందని అన్నారు. కరోనా సమయంలో ఫ్రంట్ లైన్ వారియర్స్ అని రాష్ట్ర ప్రభుత్వం గొప్పలు చెప్పి ఇప్పుడు కనీసం ఆశ కార్యకర్తలు సమ్మె చేస్తా ఉంటే వీరికి పట్టించుకోవడం ప్రభుత్వ మొండి వైఖరికి నిదర్శనం అని మండిపడ్డారు ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ఆశ కార్యకర్తల జేఏసీ నాయకులతో చర్చించి వీరి న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని సురేష్ గొండ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆలస్యం అయినచో వీరి యొక్క ఆందోళన ఉధృతమై ఏదైనా జరిగితే అప్పుడు రాష్ట్ర ప్రభుత్వమే బాధ్యత వహించవలసి వస్తదని ఆయన హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో ఆశా కార్యకర్తల నాయకులు అనిత, శోభ, లక్ష్మి, అరుణ, సుమలత, విజయ, శ్యామల, శాంత, కమల, ఈశ్వరి, మంజుల, రేణుక మండలంలోని ప్రతి గ్రామ ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

యూత్ ఫోరం 5వ రోజు రిలే నిరాహారదీక్ష లో భాగంగా బురద కూడుకున్న రోడ్లపై కూర్చుని నిరసన

కామారెడ్డి / జుక్కల్, అక్టోబర్ 7 (వాయిస్ టుడే ప్రతినిధి): జుక్కల్ నియోజకవర్గం లోని జుక్కల్ మండలం కేంద్రాన్ని మున్సిపాలిటీ గా ,రెవెన్యూ డివిజన్ గా మార్చాలిని జుక్కల్ యూత్ ఫోరం 5వ రోజు రిలే నిరాహారదీక్ష లో భాగంగా జుక్కల్ మండలాల కేంద్రంలో ఉన్న బురద కూడుకున్న రోడ్లపై కూర్చుని నిరసన తెలియజేసిన జుక్కల్ యూత్ ఫోరం సభ్యులు అయిల్వార్ మారుతి, సాయికర్ణ జాధవ్, బిరదర్ మారుతి, విఠల్, ప్రకాష్ బిజెపి నాయకులు ప్రశాంత్ పాటిల్, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇమ్రాన్, తదితరులు పాల్గొన్నారు.

నూతన గోదాం నిర్మాణానికి భూమి పూజ

కామారెడ్డి / జుక్కల్, అక్టోబర్ 7 (వాయిస్ టుడే ప్రతినిధి) : జుక్కల్ నియోజకవర్గం బిచ్కుంద మండలంలోని సీతారాం పల్లి గ్రామంలో 250 మెట్రిక్ టన్నుల గోదాం నిర్మాణానికి భూమి పూజ పెద్ద కొడంగల్ సహకార సంఘం ఆధ్వర్యంలో నిర్మిస్తున్న గోదాం. సహకార సంఘం అధ్యక్షులు హనుమంత్ రెడ్డి, మరియు ఉపాధ్యక్షులు ర్యాల సంగారెడ్డి భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు. ఇట్టి కార్యక్రమంలో ఎంపీపీ ప్రతాప్ రెడ్డి, జెడ్పిటిసి రాజు (శ్రీహరి), మార్కెట్ కమిటీ చైర్మన్ నాగనాథ్ పటేల్, మండల పార్టీ అధ్యక్షులు వెంకట్రావు దేశాయ్, సర్పంచ్ గంగారెడ్డి, స్థానిక ఎంపిటిసి శ్రీ చంద్రకళ నారాయణరెడ్డి, ఎంపీటీసీ ఫోరం అధ్యక్షులు సిద్ధిరాం పటేల్, ఇతర గ్రామ సర్పంచులు, మరియు ఎంపీటీసీ సభ్యులు, సీతారాంపల్లి గ్రామ పెద్దలు రైతులు సహకార సంఘం సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

ఆర్మీ అగ్ని వీర్ జవాన్‌కు దన్నూర్‌లో ఘన సన్మానం

కామారెడ్డి / జుక్కల్, అక్టోబర్ 7 (వాయిస్ టుడే ప్రతినిధి) : జుక్కల్ నియోజకవర్గం మద్నూర్ మండలంలోని దన్నూర్ గ్రామానికి చెందిన దేవ కత్తే నవీన్ కుమార్, ఆర్మీ అగ్ని వీర్ జవాన్ గా ఎంపిక కావడం ఆయన దన్నూర్ గ్రామానికి వచ్చినందుకు ఆ గ్రామ ఎంపిటిసి సభ్యులు యాదవ్ రావు, టిఆర్ఎస్ పార్టీ మండల బీసీ సెల్ అధ్యక్షులు దేవదాస్ పటేల్, ఆర్మీ జవాన్ కు ఘనంగా శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా మా గ్రామం నుండి ఆర్మీలో మొదటి జవాన్ గా ఎంపిక కావడం ఎంతో ఆనందంగా ఉందని గ్రామస్తుల పేర్కొన్నారు. ఆర్మీ జవాన్ కు సత్కరించిన కార్యక్రమంలో శివాజీ అడ్వకేట్ హనుమంతరావు దేవకత్తే శివాజీ వెంకట్రావు గజానంద్ సంతోష్ గణేష్తదితరులు పాల్గొన్నారు.

Grounds
Organised By:
FUN AND FITNESS, Secunderabad
n 16th September 2023
11:53

ఆటల్లో ప్రతిభ కనబరిచిన రిపుల్స్ విద్యార్థులు

విద్యార్థులకు చదువుతో పాటు ఆటలు ముఖ్యం

కామారెడ్డి / జుక్కల్, అక్టోబర్ 7 (వాయిస్ టుడే ప్రతినిధి): బాన్సువాడ పట్టణంలోని రిపుల్స్ విద్యార్థులు ఆటల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచారు. ఉపాధ్యాయుల ప్రోత్సాహంతో విద్యతో పాటు, ఆటల్లోనూ విద్యార్థులు ఆరితేరుతున్నారని, రాష్ట్రస్థాయిలో జిల్లా పేరును పాఠశాల మా విద్యార్థులు నిలబెట్టుతున్నారని ఉపాధ్యాయ బృందం తెలిపారు, ఇటీవలే హైదరాబాద్ లో జరిగిన ఖేలో హైదరాబాద్ అథ్లెటిక్స్ ఛాంపియన్షిప్ అండర్ 8, అండర్ 12,అండర్ 14, అండర్ 17 పాల్గొన్నారు. పాఠశాల నుండి మరింత కొంతమంది విద్యార్థులను క్రీడాకారులుగా తీర్చిదిద్దుతామని పాఠశాల ఫౌండర్ అనిల్ కుమార్ పాటిల్ తెలిపారు. రిపుల్స్ లర్నింగ్ క్యాంపస్ పాఠశాల నుండి ఖేలో హైదరాబాద్ అకాడమీ స్టేట్ ఛాంపియన్ లో పాల్గొనడం జరిగింది. అందులో రిపుల్స్ క్యాంపస్ నుండి 21 మందికి విద్యార్థులు పాల్గొనగా, ఫైనల్స్ లో విద్యార్థిని దొడ్ల విహన రెడ్డి 100మీ. 50మీ పరుగు పందెంలో కాంస్య పతకాలు పొందింది. ఇందులో 50 పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారని, ఖేలో హైదరాబాద్ ఈవెంట్ ఆర్గనైజర్ తెలిపారు. విద్యార్థుల విజయం పట్ల పాఠశాల ఫౌండర్ అనిల్ కుమార్ పాటిల్, పీ.ఈ.టి రంజిత్ , ఉపాధ్యాయ బృందంతో పాటు తల్లిదండ్రులు ఆనందాన్ని వ్యక్తం చేశారు. రాష్ట్రస్థాయిలో విద్యార్థులు ప్రతిభ కనబరచడంతో పలువురు విద్యార్థులను అభినందించారు. విద్యార్థులను అభినందించిన వారిలో యజ్ఞ, ఉన్నారు.

బీఆర్ఎస్ పార్టీకి వెన్నుపోటు పొడుస్తున్న నాయకుడిపై చర్యలు తీసుకోవాలి

కామారెడ్డి/ బిక్కనూర్, అక్టోబర్ 07(వాయిస్ టుడే) జిల్లా కేంద్రానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకుడు గత కొంతకాలంగా పార్టీ వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడుతూ, పార్టీని బలహీన పరచేందుకు ప్రతిపక్షాలతో చెయ్యి కలిపి, ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్ చిత్రపటాన్ని ఫ్లెక్సీలో పెట్టకుండా అడ్డుకున్న సంబంధిత నాయకున్ని వెంటనే పార్టీ నుండి సస్పెండ్ చేయాలని, బిక్కనూర్ మండలంలోని, బస్వాపూర్ ఉపసర్పంచ్ బిక్షపతి మంత్రి కేటీఆర్ ను శనివారం కోరినట్లు చెప్పారు. ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్ కు వ్యతిరేకంగా గ్రూపు రాజకీయాలు చేస్తే సహించేది లేదని కేటీఆర్ హెచ్చరించినట్లు తెలిపారు. ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్ కాళ్లు పట్టుకుంటే మున్సిపల్ చైర్మన్ పదవి ఇప్పించిన విషయం మరచిన నాయకున్ని పార్టీ నుంచి తరిమికొట్టాలన్నారు.

గాయత్రి జూనియర్ కళాశాల యాజమాన్యంపై వెంటనే చర్యలు తీసుకోవాలి

అర్హత లేని అధ్యాపకులతో విద్యాబోధన,పత్తాలేని ఫైర్ సెప్టిలు,ప్లే గ్రౌండ్స్

టీ.సి.లు మేమ్మోల పేరిట 3 నుంచి 5 వేల రూపాయల వరకు వసూళ్లు

మమ్ముల మత్తులో ఇంటర్ జిల్లా విద్యాశాఖ అధికారూలు

(A.I.S.) జిల్లా అధ్యక్షులు బైరాపూర్ రవీందర్ గౌడ్ డిమాండ్..

GAYATH
JUNIOR COLLE
Near Markandeya Mandir, BICH
GROUPS: MPC, BIPC, CEC & HEC (Co-
Cell: 9032869251, 9441961

కామారెడ్డి / జుక్కల్, అక్టోబర్ 7 (వాయిస్ టుడే ప్రతినిధి) జుక్కల్ నియోజకవర్గం బిచ్కుంద మండల కేంద్రంలో ఉన్న గాయత్రి జూనియర్ కళాశాల యాజమాన్యం ఇష్టానూ సారంగా అధిక పీజులు వాసులు చేస్తున్నారని (ఏ.ఐ.ఎస్.బీ) ఆల్ ఇండియా స్టూడెంట్స్ బ్లాక్ జిల్లా అధ్యక్షులు బైరాపూర్ రవీందర్ గౌడ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిచ్కుంద మండల కేంద్రంలో ఉన్న గాయత్రి జూనియర్ కళాశాలలో ఇంటర్ పూర్తి అయి ఉత్తిర్ణత సాధించిన విద్యార్థులకు తమ తమ టీ.సీ.లు మేమేల కోసం వస్తే ఈ కళాశాలలో చెలించవాల్సిన పీజులను పూర్తి స్థాయిలో చెలించినప్పటికి ఆయా సర్టిపికెట్స్ ఇవ్వాలంటే 3 వేల నుంచి 5 వేల రూపాయల వరకు చెలించవాల్సిందేనని ఈ కళాశాల యాజమాన్యం డిమాండ్ చేస్తున్నారని వారు పేర్కొన్నారు. ఈ విషయంపై జిల్లా ఇంటర్మీడియాట్ అధికారులు, విద్యార్థులకు టీ.సీ.లు కానీ మేమేల విషయంలో అందించేందుకు ఎలాంటి ఇబ్బందులకు గురి చేయవద్దని ఆదేశాలు జరిచేసినప్పటికీ ఈ కళాశాల యాజమాన్యం మాత్రం అమలుకు నోచుకోవడం లేదని వారు తెలిపారు. మరియు ఈ కళాశాలల్లో అయితే అర్హులైన లేక్చరర్లతో విద్యాబోధన చేపడుతలేరని, ఫైర్ సెప్టీ, ప్లే గ్రౌండ్,కంప్యూటర్లు,ల్యాబ్స్ మరియు సరైన సదుపాయాలు లేవని ఆయన అన్నారు. మరియు విద్యార్థుల దెగ్గర నుంచి ఇష్టం వచ్చినట్లు విచ్చాలవిడిగా అధికాపిజులు వాసులు చెంస్తూన్నారని మరియు ఈ కళాశాలలో అర్హులైన లెక్చరర్లు లేక విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్న ఈ కళాశాల యాజమాన్యంపై జిల్లా ఇంటర్మీడియాట్ అధికారులు జిల్లా ఉన్నత అధికారులు వెంటనే స్పందించి విద్యార్థులకు న్యాయం చేసి ఈ కళాశాల యొక్క గుర్తింపును వెంటనే రద్దు చేయాలని ఆయన జిల్లా విద్యాశాఖ అధికారులను కోరారు.

వాయిస్ టుడే
జనగాత్రం - మననేత్రం

ముబారస్‌పూర్‌లో చాకలి ఐలమ్మ విగ్రహాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే రఘునందన్ రావు

దుబ్బాక (వాయిస్ టుడే ప్రతినిధి) అక్టోబర్ 7: సిద్దిపేట జిల్లా దౌల్తాబాద్ మండలం ముబారస్‌పూర్‌లో ఎమ్మెల్యే రఘునందన్ రావు పర్యటించారు గ్రామస్తులతో చాకలి ఐలమ్మ విగ్రహాన్ని ఆయన ఆవిష్కరించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే రఘునందన్ రావు మాట్లాడుతూ వీరనారి చాకలి ఐలమ్మ ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని సూచించారు ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు పాల్గొన్నారు.

ఆడపడుచులకు బతుకమ్మ చీరాలు

GHMC
శేరిలింగంపల్లి సర్కిల్ - 20
" బతుకమ్మ "
...ల పంపిణి కార్యక్రమము
4000/-
SCHOOL

కొండాపూర్: బతుకమ్మ పర్వదినం సందర్భాన్ని పురస్కరించుకొని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ ఆడపడుచులకు అందిస్తున్న బతుకమ్మ చీరాలను ఈ రోజు కొండాపూర్ డివిజన్ పరిధిలోని ప్రేమ్ నగర్ ఏ బ్లాకులో పలువురు మహిళలకు అందజేశారు. సీఎం కేసీఆర్ ప్రతి పండుగకు కూడా బట్టలు అందిచడం జరుగు తుందని, రంజాన్ కు తోఫాలను, క్రిస్మస్ కు కానుకలను, దసరాకు బతుకమ్మ చీరాలను మన తెలంగాణ ప్రభుత్వం అందజేస్తూ, పేద వారిని అక్కున చేర్చుకోవటం జరుగుతుందని అన్నారు.

సెంట్రల్ లైటింగ్ ప్రారంభించిన ఎం పి వద్ది రాజు

కొత్తగూడెం, అక్టోబర్ 07 (వాయిస్ టుడే): కొత్తగూడెం నియోజకవర్గ పరిధిలోని సుజాతనగర్ మండల కేంద్రంలో శనివారం సెంట్రల్ లైటింగ్‌ను రాజ్యసభ సభ్యులు వద్ధి రాజు రవిచంద్ర ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు, ప్రముఖ న్యాయవాది కాసుల వెంకట్ , అధికారులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

డ్రంక్ అండ్ డ్రైవ్ వాహనాలు తనిఖీలు చేసిన: ఎస్సై శేఖర్ రెడ్డి..

ముస్తాబాద్ అక్టోబర్ .07 (వాయిస్ టుడే ప్రతినిధి): రాజన్న సిరిసిల్ల జిల్లా : ముస్తాబాద్ మండల కేంద్రంలో నీ స్థానిక ఎస్సై శేఖర్ రెడ్డి, ఆధ్వర్యంలో డ్రంక్ అండ్ డ్రై వాహనాల తనిఖీలు నిర్వహించారు. భారీ వాహనాలు కార్లు నడిపే వారికి తనిఖీలు చేపట్టి తగు జాగ్రత్త చర్యలు వివరించారు. డ్రంక్ తీసుకొని అతిక్రమించి రహదారిపై వాహనాలు నడిపితే కఠిన చర్య తప్పు వని హెచ్చరించారు, ఆయన వెంట కానిస్టేబుల్ చంద్రశేఖర్, హోంగార్డ్ శంకర్ పాల్గొన్నారు..

విద్యార్థులకు టై, బెల్ట్ లు బహుకరణ

జనగామ జిల్లా
INTERNATIONAL
VAISH FEDERATION

జనగామ జిల్లా,రఘునాథపల్లి, అక్టోబర్ 7, (వాయిస్ టుడే): రఘునాథపల్లి పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు కూరెల్లి ఉపేందర్ గుప్తా మనవడు రిత్విక్ జన్మదిన సందర్భంగా శనివారం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థిని విద్యార్థులకు బెల్టులు, టై, బ్యాడ్జీలు బహుకరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల గౌరవ అధ్యక్షులు అయిత జయరాములు, గౌరవ అధ్యక్షులు బచ్చు చిరంజీవి, ఓరుగంటి శంకర్ లింగంగుప్తా, జనగామ జిల్లా ఐవిఎఫ్ యువజన సహాయ కార్యదర్శి కూరెళ్ళ వేద కుమార్, వినయ్ కుమార్, మండల ఆర్యవైశ్య సంఘం ప్రధాన కార్యదర్శి తుమ్మలపల్లి సోమేశ్వర్, సభ్యులు గందె లిరిల్ కుమార్, పుల్లూరు మణికంఠ, వర్తక సంగం కార్యదర్శి పల్ల వెంకటరమణ, స్కూల్ చైర్మన్ ఎండీ రఫీ తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగాల్లో ఎంపికైన వారికి సన్మానం

వాయిస్ టుడే - జమ్మికుంట: పోలీస్ కానిస్టేబుల్ ఉద్యోగాల్లో ఎంపికైన వారికి సన్మానం చేసిన కౌన్సిలర్ పొనగంటి.మల్లయ్య జమ్మికుంట మున్సిపల్ పరిధిలో ఇటీవల విడుదల అయిన కానిస్టేబుల్ నియామకాల్లో నియామకం పొందిన గౌస్, సోహెల్, సల్మాన్, రామకృష్ణ లను స్థానిక గ్రంథాలయంలో 23 వ వార్డ్ కౌన్సిలర్ పొనగంటి.మల్లయ్య మరియు పట్టణ ఎస్ ఐ శ్రీధర్ సన్మానించి స్వీట్ తినిపించారు. ఈ కార్యక్రమం లో విద్యార్థుల తల్లి తండ్రులు అలాగే గ్రంథాలయ పాటకురాలు తదితర వార్డ్ ప్రజలు పాల్గొన్నారు.

మీకు అండగా నేనున్నా: నామ నాగేశ్వరరావు

నా ఇంటి తలుపులు ప్రజల కోసం ఎప్పుడూ తెరిచే ఉంటాయి

భద్రాద్రి కొత్తగూడెం అక్టోబర్ 7 (వాయిస్ టుడే) : రానున్న ఎన్నికల సంగ్రామంలో అంతా కలసి కట్టుగా ముందుకు సాగి మదన్ లాల్ ను మంచి మెజార్టీతో గెలిపించుకుందామని బీఆర్ ఎస్ లోక్ సభా పక్ష నాయకులు, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు, వైరా నియోజకవర్గ ఎన్నికల ఇంచార్జి నామ నాగేశ్వరరావు నియోజకవర్గ ఓటర్లకు పిలుపునిచ్చారు. జూలూరుపాడు ఆర్కే కల్యాణ మండపంలో శనివారం పార్టీ మండల అధ్యక్షులు పొన్నకంటి సతీష్ అధ్యక్షతన జరిగిన పార్టీ జూలూరుపాడు మండల ముఖ్య కార్యకర్తలు సమావేశంలో నామ మాట్లాడారు. చిన్న చిన్న పొరపాట్లు సహజం ..నేను మీకు అండగా ఉన్నా.. వాటి సంగతి నేను చూసుకుంటాను..నా ఇంటి తలుపులు ఎప్పుడూ మీ కోసం తెరిచే ఉంటాయి...బావ బామ్మర్దులు కలసి కట్టుగా ముందుకు సాగి, తిరుగులేని ఆధిక్యంతో మదన్ లాల్ గెలుపు తథ్యమన్నారు. ఎన్నికలప్పుడు వచ్చే కాంగ్రెస్, బీజేపీ లను నమ్మొద్దని, వారు చెప్పే గ్యారంటీలకు వారంటీ లేదని, వారు పాలించే రాష్ట్రాల్లో ఎక్కడా వాటిని అమలు చేయడం చాతకాని వారు ఇక్కడకు వచ్చి, మాయ, మోసపు మాటలు చెబుతున్నారని దుయ్యబట్టారు. గతంలో రైతు ఆత్మహత్యలు జరిగాయని, సంక్షేమమే లేకుండా ప్రజలు అష్ట కష్టాలు పడ్డారని గుర్తు చేశారు. ఈ సారి ఎన్నికల్లో వైరా నుంచి బీఆర్ ఎస్ అభ్యర్థి అద్భుత మెజార్టీతో గెలిపించుకుని, వైరాలో గులాబీ జెండా రెపరెపలాడాలని పేర్కొన్నారు.రైతు బిడ్డగా నాకు ఇక్కడ మంచి మెజార్టీ ఇచ్చి పార్లమెంట్ కు పంపిస్తే రైతుల గురించి పార్లమెంట్ సాక్షిగా మాట్లాడానని అన్నారు. ఇది కొనసాగాలంటేమూడోసారి కేసీఆర్ ను మళ్లీ సీఎం చేసుకోవాలని అన్నారు. ఎమ్మెల్యే రాములు నాయక్ మాట్లాడుతూ రాబోయే ఎన్నికల కురుక్షేత్రంలో అందరం సమిష్టిగా ప్రత్యర్థులపై సమరశంఖం పూరిద్దామని అన్నారు. సీఎం కేసీఆర్, ఎంపీ నామ నాగేశ్వరరావు దశ, దిశ నిర్దేశకత్వంలో ముందుకు సాగి వైరాలో గులాబీ జెండాను ఎగురవేద్దామన్నారు. ఈ సారి ఓటరు దేవుళ్ళ ఆశీస్సులు బీఆర్ఎస్ కే ఉన్నాయని, తప్పకుండా మదన్ లాల్ ను గెలిపించి, సత్తా చూపిస్తారని అన్నారు. వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని, కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణా మరింత పురోగమించాలంటే మళ్లీ కేసీఆర్ సీఎం గా రావాలన్నారు. ఎంపీ నామ నాగేశ్వరరావు పర్యవేక్షణలో వైరాలో గులాబీ జెండా ఎగురుతుందని అన్నారు. పార్టీ అభ్యర్థి బాణోత్ మదన్ లాల్ మాట్లాడుతూ ఎంపీ నామ నాగేశ్వరరావు నిర్దేశకత్వం..ఓటరు దేవుళ్ళ ఆశీస్సులు, సహాయ సహకారాలతో వైరా లో గెలుస్తానని అన్నారు. మా మధ్య పొరపొచ్చాలు ఏమీ లేవని, నన్ను గెలిపిస్తే మిమ్మల్ని అందర్నీ కడుపులో పెట్టుకొని పని చేస్తానని కేసీఆర్ నాపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టాలని వేడుకున్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో రైతు బంధు జిల్లా సమన్వయ సమితి అధ్యక్షులు నల్లమల వెంకటేశ్వరరావు, పార్టీ జిల్లా నాయకులు ఎల్లంకి సత్యనారాయణ ,జెడ్పిటిసి భూక్య కళావతి, ఎంపిపి లావణ్య సోని, దిశ కమిటీ సభ్యులు బాదావత్ బాలాజీ, మాజీ ఎంపీపీ మూడు చిట్టిబాబు, రైతు సమన్వయ సమితి మండల కన్వీనర్ ఏదళ్లపల్లి వీరభద్రం , పార్టీ జిల్లా నాయకులు పోలుదాస్ కృష్ణమూర్తి , చావా వెంకట రామారావు, దుద్దుకూరి నాగేశ్వరావు, నిమ్మలూరి కనకయ్య , ఫణితి వెంకటేశ్వర్లు, జిల్లా టెలికాం సలహా మండలి సభ్యులు చిత్తారు సింహాద్రి యాదవ్, నామ సేవా సమితి నాయకులు చీకటి రాంబాబు, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, సొసైటీ డైరెక్టర్లు, పార్టీ అనుబంధ సంఘాల అధ్యక్షులు , గ్రామ మహిళా నాయకులు తదితరులు పాల్గొన్నారు. ప్రజలు భారీగా హాజరై బ్రహ్మరథం పట్టారు. గ్రామ, మండల నేతలతో నామ విస్తృత స్థాయి సమీక్షా సమావేశం. ఈ సందర్భంగా ఎంపీ నామ నాగేశ్వరరావు గ్రామాల వారీగా బూత్ స్థాయిలో ఎన్నికల సరళిపై సమీక్షించారు. ఆయా గ్రామాల్లో గతంలో పార్టీకి వచ్చిన ఓట్లు, ఇప్పుడు ఏ విధమైన కృషి చేయాలి.. మెజార్టీ ఎలా సాధించాలన్న అంశాలపై దృష్టి పెట్టి, సమీక్షించి, గ్రామ , మండల నాయకులకు దిశా నిర్దేశం చేశారు.

అభివృద్ధికి..రాజకీయాలతో సంబంధం లేదు

మంత్రి గంగుల కమలాకర్

కరీంనగర్ అక్టోబర్ 07(వాయిస్ టుడే): తెలంగాణ ముద్దుబిడ్డ అభివృద్ధికి, రాజకీయాలతో సంబంధం లేదని పౌర సరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. కరీంనగర్ నగర్ అభివృద్ధిలో బాగంగా శనివారం 52వ డివిజన్ ముకరాంపురలో మేయర్ యాదగిరి సునీల్ రావుతో కలిసి మంత్రి గంగుల కమలాకర్ పర్యటించారు. ముఖ్యమంత్రి హామీకి చెందిన 133.84 కోట్ల రూపాయల నిధుల్లో బాగంగా పలు అభివృద్ధి పనులకు స్థానిక కార్పొరేటర్ అఖిల్ ఫిరోజ్ తో కలిసి భూమిపూజ చేసి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి గంగుల కమలాకర్ మాట్లాడుతూ..నగరంలోని డివిజన్లన్నింటిని సమాంతరంగా, పార్టీలకతీతంగా కోట్లాది రూపాయలు వెచ్చించి అభివృద్ధి చేస్తున్నామన్నారు. ఇప్పటికే వేలాది కోట్ల రూపాయలతో కరీంనగరాన్ని అభివృద్ధి చేసి, నగరం రూపురేఖలు మార్చామన్నారు. రాబోయే ఎన్నికల్లో తనని మరోసారి ఆశీర్వదిస్తే నగరాన్ని మరింత అభివృద్ధి చేసి చూపిస్తానన్నారు. కరీంనగర్ గడ్డపై ఒకసారి గెలిచిన వారు వరుసగా రెండోసారి గెలిచిన చరిత్ర లేదని, నాకు హ్యాట్రిక్ విజయాలు కట్టబెట్టిన మీకు పేరు పేరునా కృతజ్ఞతలు తెలుపుకుంటున్నానన్నారు. సమైక్య పాలనలో కరీంనగర్ అభివృద్ధి కోసం నిధులు రాక అభివృద్ధికి ఆమడ దూరంలో నిలిచిందన్నారు. తొలిసారిగా 2009లో ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత అప్పటి సీఎం కిరణ్ కుమార్ రెడ్డి వద్దకు వెళ్లి నిధులు కావాలని దరఖాస్తు ఇచ్చి దండం పెడితే వెకిలిగా నవ్వారే తప్ప రూపాయి ఇచ్చిన పాపాన పోలేదన్నారు. సమైక్య పాలనలో నిరాదరణకు గురైన తెలంగాణను అభివృద్ధి చేసుకునేందుకే పోరాడి తెలంగాణను సాధించుకున్నామని, స్వయం పాలనలో కరీంనగర్ అభివృద్ధి కోసం సీఎం కేసీఆర్ వేలకోట్ల నిధులను విడుదల చేశారన్నారు. పచ్చని తెలంగాణను చూస్తే కాంగ్రెస్, బీజేపీ ల కడుపు మండుతుందని, ఇక్కడి సంపదను మళ్ళీ దోచుకునేందుకు ఆంధ్ర నాయకులు ముసుగులు వేసుకుని తెలంగాణకు వస్తున్నారన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ చేతిలోనే తెలంగాణ రాష్ట్రం సురక్షితంగా ఉంటుందన్నారు. మళ్లీ కేసీఆర్ నాయకత్వం కొనసాగితేనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని, ఆంధ్ర ముసుగులో ఉన్న డిల్లీ పాలకుల చేతికి వెళ్తే అస్తవ్యస్తంగా మారుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కో ఆప్షన్ సభ్యులు అమ్జద్ అలీ, మాజీ డిప్యూటీ మేయర్ అబ్బాస్ షమి తదితరులు పాల్గొన్నారు.

అర్హులైన లబ్ధిదారులకు గృహలక్ష్మి ప్రొసీడింగ్ కాపీలు పంపిణీ, బియువకులకు క్రికెట్ స్పోర్ట్స్ కిట్స్

ముస్తాబాద్ అక్టోబర్ 07 (వాయిస్ టుడే ప్రతినిధి) రాజన్న సిరిసిల్ల జిల్లా: ముస్తాబాద్ మండలంలోని తుర్కపల్లె గ్రామంలో గ్రామ సర్పంచ్ కాశోల్ల పద్మ దుర్గాప్రసాద్ ఆధ్వర్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టిన గృహలక్ష్మి పథకం ద్వారా లబ్ధి పొందిన గృహలక్ష్మి ప్రొసీడింగ్ కాపీలు యువకులకు క్రికెట్ స్పోర్ట్స్ కిట్స్ తో పాటు టీషర్ట్స్ సర్పంచ్ కాశోల్ల పద్మ చేతుల మీదుగా పంపిణీ చేశారు,ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ జవాజి కృష్ణ వేణి బాలకిషన్, వార్డు.మెంబర్లు రామస్వామి రాజు నర్సవ్వ అంకని దుర్గవ్వ మహిళలు యువకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు..

ఉత్తమ అవార్డుకు ఎంపికైన ఉపాధ్యాయురాలు పద్మజా వెంకట్ రెడ్డి

చేవెళ్ల...అక్టోబర్ 07(వాయిస్ టుడే): శంకర్పల్లి మండలం వెల్వర్తి గ్రామంలో ప్రాథమిక పాఠశాలలో 11 సంవత్సరాల నుండి ఉపాధ్యాయురాలుగా పనిచేస్తున్న పద్మజ రెడ్డి.పుస్తకాల్లోని పాఠాలను పాటలు, కథలుగా మార్చి చెప్పడం ఆమె ప్రత్యేకత. ఆ వినూత్న బోధనతో విద్యార్థుల మనసుతో పాటు అనేక అవార్డులూ గెలుచుకున్నారు. ఇటీవల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు ఎంపికయ్యారు. ఈ నెల అక్టోబర్ 5న శంకర్‌పల్లి పట్టణ కేంద్రంలో గల బద్దం సురేందర్ రెడ్డి గార్డెన్స్ లో జరిగిన కార్యక్రమంలో ఎంపీపీ గోవర్ధన్ రెడ్డి, ఎంపీడీవో వెంకయ్య గౌడ్, ఎంఈఓ సయ్యద్ అక్బర్ చేతులమీదుగా అవార్డు అందుకున్నారు. ఆమె.. మండల పరిధి ఎల్వరి గ్రామంలో గల ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయురాలు. ఉత్తమ పురస్కారం అందుకున్న నేపథ్యంలో ... ఆమె మాట్లాడుతు తల్లిదండ్రులు ప్రోత్సాహంతో ఉన్నత చదువులు చదివి ఉపాధ్యాయురాలుగా విద్యార్థులకు మంచి విద్యను అందించాలని విద్యార్థులతో కలిసి వారికి కథలు గేయాలు యోగ చెప్తే ఆసక్తి చూపేవారు.వారికి నచ్చుదంతో బుద్ధిగా కూర్చొని మళ్లీ మళ్లీ పాడమనేవారు. విద్యార్థులకు డాన్స్ నేర్పించాను ఇక్కడ చదువుతున్న పిల్లలు చాలా పేదవారు. వారి పరిస్థితి చూసి ప్రతి సంవత్సరం మా ఇద్దరు పిల్లల పుట్టిన రోజులకు నోటు పుస్తకాలు, స్టేషనరీ పంపిణీ చేశాను. మండల స్థాయి టిఎల్ఎం మేలాలో ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు ఆంగ్లంలో అందుకున్నా. తాజాగా మండల స్థాయి అవార్డు రావడం చాలా సంతోషంగా ఉంది. దీంతో నా బాధ్యత మరింత పెరిగింది. నా భర్త, నాన్న, నా గురువుల ప్రోత్సాహంతో నేను ఈ స్థాయిలో ఉన్నా అని చెప్పుకొచ్చారు.

హోంమంత్రి మహమూద్ ఆలీని బర్త్ రఫ్ చేయాలి

నర్సాపూర్ అక్టోబర్ 7 వాయిస్ టుడే: ఎల్లప్పుడూ జాగ్రత్తతో ఉంటూ, విధులు నిర్వహిస్తున్న గిరిజనబిడ్డ బాబునాయక్ పై రాజ్యాంగ పరమైన పదవిలో ఉండి, ప్రజల శాంతిభద్రతల పర్యవేక్షించే హోంశాఖ మంత్రి గా ఉన్న మహమూద్ అలీ బాబునాయక్ చెంప పైన చేయి వేసుకోవడం ఎంతవరకు సమంజసమని నర్సాపూర్ తాలూకా గిరిజన సంక్షేమ సంఘం అధ్యక్షులు సూర్యంచౌహన్ ప్రశ్నించారు. శనివారం ఆయన మండల కేంద్రమైన శివంపేటలో ఈ ఘటనపై విలేకరులతో మాట్లాడారు. ప్రభుత్వ విధులు నిర్వహిస్తున్న, ప్రభుత్వ ఉద్యోగి పైన హోంమంత్రి చేయి వేసుకోవడాన్ని, దాడి చేయడాన్ని, తాము తీవ్రంగా ఖండిస్తున్నామని, ఈ ఘటనను గవర్నర్ తమిళసై సౌందర్ రాజన్ సుమోటోగా స్వీకరించి, హోంమంత్రి మహమూద్ ఆలిని, రాష్ట్ర మంత్రివర్గం నుంచి బర్తరఫ్ చేయాలని లేనియెడల వచ్చే ఎన్నికల్లో గిరిజనులం ఏకమై, తాము ఏ వైఖరి తీసుకోవాలో ఆ వైఖరీ తీసుకుంటామని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ముఖ్యమంత్రి కేసీఆర్ టకోటా ను హోంమంత్రి చేసి చెప్పున్నది ఏమిటి, మంత్రులు చేస్తున్నది ఏమిటి, ముఖ్యమంత్రి అవలంబిస్తున్న ప్రాధాన్యతల క్రమం ఏమిటి, ఈ రాష్ట్రంలో రౌడీ ధర్భర్ నడుపుతున్నారని, ఈ రాష్ట్రాన్ని రావణ కాష్టంగా మారుస్తున్నారని ఆయన ప్రభుత్వ తీరుపై విరుచుకుపడ్డారు. ఈ ప్రపంచంలో ఒకే భాష, ఒకే వేషధారణ కలిగిన గిరిజనుల కోసం ఆగస్టు 8న ప్రపంచ గిరిజన దినోత్సవం నిర్వహించడానికి ఇప్పటికే 14 దేశాలు సంతకాలు చేశాయని సూర్యం చౌహాన్ గుర్తు చేశారు. అదేవిధంగా గిరిజనుల ఆరాధ్య దైవమైన సేవలాల్ మహారాజ్ జయంతిని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సెలవుదినంగా ప్రకటించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో గిరిజన నాయకులు గేమ్సింగ్, భాస్కర్ నాయక్, బబ్లుచవాన్, సక్రు నాయక్, లింగనాయక్, కిష్టా నాయక్, భీమానాయక్, సోనీబాయ్, జగ్నిబాయ్, అంతదితరులు పాల్గొన్నారు

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును పంపిణీ చేసిన జడ్పీటిసి

అశ్వాపురం, అక్టోబర్ 7: (వాయిస్ టుడే): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలం గొల్లగూడెం గ్రామానికి చెందిన మచ్చా రాజేశ్వరి కి రూ 60,000 విలువ గల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును శనివారం జడ్పీటిసి సూది రెడ్డి సులక్షణ, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కోడి అమరేందర్ యాదవ్ స్వయంగా వారి ఇంటికి వెళ్లి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదప్రజల ఆరోగ్యం పట్ల ప్రభుత్వం ఎంతో కృత నిశ్చయంతో పని చేస్తుందని, ఆరోగ్య శ్రీ పథకం ద్వారా లబ్ధి పొందలేని వారికి ముఖ్యమంత్రి సహాయనిధి పథకం ద్వారా కెసిఆర్ ఆదుకోవడం ఎంతో అనందం గా ఉంది అని అన్నారు.ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ కంచుగట్ల వీరభద్రం, దైద నారాయణరెడ్డి,సూదిరెడ్డి గోపిరెడ్డి, ఏనుగుల సత్యనారాయణ, దావ వీరస్వామి, గజ్జి లింగయ్య, కొండ్రు సమ్మయ్య, కుంజా కాంతయ్య, పోడియం వెంకటేశ్వర్లు గొల్లగూడెం సర్పంచ్ తాటి సుజాత, ఉప సర్పంచ్ బొల్లినేని గణేష్, పసుల శివకృష్ణ, మంగళగిరి రామకృష్ణ, మండల యూత్ అధ్యక్షుడు గద్దల రామకృష్ణ, మండలం మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఎస్.కె నయీమ్, రాసాల రమేష్, నరేష్, గజ్జి లోహిత్ యాదవ్,తోట పెద్ద సత్యనారాయణ,బత్తుల సత్యనారాయణ,జూపెల్లి కిరణ్,రాయపూడి అశోక్, వీరబోయిన సతీష్, జక్కుల మనోజ్, బత్తుల నాగరాజు, ఎండి జావీద్, కరకాపల్లి డేవిడ్ పాల్గొన్నారు.

ఎండు గంజాయి రవాణా, అమ్మకం దారుల అరెస్ట్

ముస్తాబాద్ అక్టోబర్. 07 (వాయిస్ టుడే ప్రతినిధి): రాజన్న సిరిసిల్ల జిల్లా ఎక్సైజ్ అధికారి సామల పంచాక్షరీ మరియు కరీంనగర్ ఎక్సైజ్ ఉప కమీషనర్ విజయ భాస్కర్ రెడ్డి ల విశ్వసనీయమైన సమాచారం మేరకు సిరిసిల్ల ఎక్సైజ్ టాస్కోర్స్ మరియు సిరిసిల్ల ఎక్సైజ్ సిబ్బంది సిరిసిల్ల సివిల్ హాస్పిటల్ ఎం.డి. నయీమ్ (మార్కేండాయ వీధి సిరిసిల్ల) గంజాయి నాందేడ్ నుంచి తెచ్చి చింతకుంట సంతోష్ (గాంధీ చౌక్ సిరిసిల్ల) అను అతనికి విక్రయిస్తుండగా, ఎక్సైజ్ వారు పట్టుకొని సోదాచేయగా వీరి వద్ద 36 గ్రాముల గంజాయి లభ్యం ఐనదని ఎక్సైజ్ సి.ఐ. శ్రీ గులామ్ ముస్తాఫా తెలిపారు. గంజాయి రవాణా చేయడం, కల్గి ఉండడం మరియు సేవించడం మత్తు పదార్థాల నిరోధక చట్టం ప్రకారం నేరం అని తెల్పి, మేజిస్ట్రేట్ ముందు హాజరు పరిచి కరీంనగర్ జైలు కు తరలించడమైనదని ముస్తాఫా తెలిపారు. ఈ దాడిలో టాస్కోర్స్ యస్సై శైలజ, సిరిసిల్ల ఎక్సైజ్ యస్సై లు ముకుంద శేఖర్ మరియు రాజెందర్ పాల్గొన్నారు..

బతుకమ్మ చీరలను పంపిణీ చేసిన సర్పంచ్ మల్లారెడ్డి

అశ్వాపురం, సెప్టెంబర్ 7:(వాయిస్ టుడే): భద్రాది కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలం మొండికుంట గ్రామపంచాయతీ కార్యాలయంలో శనివారం సర్పంచ్ మర్రి మల్లారెడ్డి ఆధ్వర్యంలో బతుకమ్మ పండుగ సందర్భంగా చీరల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత తెలంగాణలో బతుకమ్మ పండుగ ప్రధానమైనదని, తెలంగాణ ప్రభుత్వం బతుకమ్మ పండుగ సందర్భంగా మహిళలందరికీ ప్రభుత్వ కానుకగా చీరల పంపిణీ కార్యక్రమం చేపట్టిందని అన్నారు. మహిళలందరూ బతుకమ్మ పండుగను ఉత్సాహభరితంగా, ఆనందంగా, సంతోషంగా జరుపుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సుధీర్ , నరేష్, కార్యదర్శి ప్రవీణ్ పాలక వర్గ సభ్యులు కొల్లు ఉప్పల్ రెడ్డి, చలమల్ల శివారెడ్డి, ముసుకు జయమ్మ, మంగి విజయ, ప్రశాంతి, మహిళలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

నియామక పత్రాన్ని అందజేసిన ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కన్వీనర్ బాణావత్ గోవింద నాయక్

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో: నిర్మల్ జిల్లా కేంద్రం టి ఎన్ జి ఓ భవనంలో ఎల్ హెచ్ పి ఎస్ జిల్లా కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో లంబాడ హక్కుల పోరాట సమితి నూతన ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షుడిగా గూగ్లావత్ బాపూరావు నాయక్ ను నియమించడం జరిగింది ఈ యొక్క నియామక పత్రం లంబాడా హక్కుల పోరాట సమితి జాతీయ అధ్యక్షులు డాక్టర్ తేజావత్ బెల్లయ్య నాయక్ రాష్ట్ర అధ్యక్షులు బుక్యా కొట్యీ నాయక్ నాయకత్వంలో రాష్ట్ర కన్వీనర్ జాదవ్ అశోక్ నాయక్ ఉమ్మడి జిల్లా కన్వీనర్ బాణావత్ గోవింద నాయక్ చేతుల మీదుగా అందజేయడం జరిగింది రాష్ట్రీయ కమిటీ ఆదేశాల మేరకు ఆదిలాబాద్ జిల్లా నూతన అధ్యక్షుడిగా బాపూరావు నాయక్ నియమించారు అనంతరం గుడ్లావత్ బాపురావు నాయక్ మాట్లాడుతూ నన్ను జాతీయ అధ్యక్షుడు తేజావత్ బెల్లయ్య నాయక్ మరియు రాష్ట్ర అధ్యక్షులు కోట్యా నాయక్ ఆధ్వర్యంలో జిల్లా కన్వీనర్లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్న నాకు ఇచ్చిన బాధ్యతలు నా తుది శ్వాస ఉన్నంతవరకు గిరిజన జాతిపై పోరాటం చేస్తానని ఎప్పటికప్పుడు గిరిజన ప్రజలకు అందుబాటులో ఉంటానని అన్నారు ఈ కార్యక్రమంలో జాదవ్ అశోక్ నాయక్ కామ్లే సూర్యకాంత్ పాకల సతీష్ రవీందర్ పరమేష్ రవి రాజన్న తదితరులు పాల్గొన్నారు.

రక్తదానం చేస్తున్న ఉద్యోగులు.. మెగా రక్తదాన శిబిరం

కరీంనగర్ అక్టోబర్ 07(వాయిస్ టుడే): నగరంలో ఒక ప్రయివేటు ఫంక్షన్ హాల్లో కరీంనగర్ టాటా ఏఐఏ ఇన్సూరెన్స్ కంపెనీ వారు మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. అనేక మంది ఉద్యోగులు, లీడర్లు, ఏజెంట్లు సిబ్బంది ఉత్సాహంగా పాల్గొని రక్తదానం చేశారు. ఆపదలో ఉన్న వారికి ఉపయోగపడే రక్తాన్ని దానం చేయడం మించిన సంతోషం లేదన్నారు. ఈ సంధర్భంగా బ్రాంచి మేనేజర్ రామకృష్ణ రెడ్డి సూర మాట్లాడుతూ..మా సిబ్బంది సమాజానికి బీమా ఇవ్వడానికి ముందున్నట్లే సేవా కార్యక్రమాల్లో కూడా ముందుంటామని నిరూపించారు. ఒక్క మెసేజ్ తోనే అనేక మంది రక్తదానం చేయడానికి ముందుకు వచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కంపెనీ మేనేజర్ రామకృష్ణరెడ్డి సూర, కంపనీ భాగస్వామి నరేందర్ రావు, అసిస్టెంట్ మేనేజర్ వీరస్వామి, ఆదర్శ్, సుమలత తదితరులు పాల్గొన్నారు.

జమ్మికుంట పట్టణంలోని గాంధీ చౌరస్తాలో ప్రధాని మోడి దిష్టి బొమ్మ దగ్ధం

వాయిస్ టుడే - జమ్మికుంట: కాంగ్రెస్ పార్టీ అధినేత రాహూల్ గాంధీ ఫోటోలను, ఫ్లెక్సీలను బీజేపి నాయకులు మార్ఫింగ్ చేసి కించపరిచే విధంగా చేసినందుకు నిరసనగా కాంగ్రెస్ పార్టీ జమ్మికుంట పట్టణ అధ్యక్షుడు కసుబోజుల వెంకన్న మరియు మండల అధ్యక్షులు ఎర్రబెల్లి రాజేశ్వరరావు ఆద్వర్యంలో పార్టీ శ్రేణులు స్థానిక గాంధీ చౌరస్తా లో ప్రధాని నరేంద్ర మోడి దిష్టి బొమ్మ ను దగ్ధం చేశారు. మోడి హటావో దేశ్ కి బచావో అంటూ నినాదాలు చేశారు.ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షుడు కసుబోజుల వెంకన్న మాట్లాడుతూ రాహూల్ గాంధీ చేసిన జోడో యాత్రకు వచ్చిన ఆదరణ ను చూసి ఓర్వలేక,జీర్ణించుకోలేక బిజేపి నాయకులు అనుచిత వ్యాఖ్యలు చేస్తూ, ఫోటోలను మార్ఫింగ్ చేసి కించపరిచేలా వ్యవహరిస్తున్నారని ధ్వజమెత్తారు. చిల్లర పనులు మానుకోకపోతే తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు. రాబోయే రోజులలో రాహుల్ గాంధీ ప్రధానమంత్రి కావడం ఖాయమని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ నియోజకవర్గ మైనారిటీ సెల్ చైర్మన్ సలీం పాష, NSUI జిల్లా ఉపాధ్యక్షుడు MD ఇమ్రాన్, NSUI జిల్లా కార్యదర్శి MD పర్వేజ్, మండల NSUI అధ్యక్షుడు వాసాల సుదీర్, మాజీ వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ MD సలీం, జమ్మికుంట పట్టణ మాజీ బిసి సెల్ అధ్యక్షులు యగ్గని శ్రీనివాస్, మాజీ మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు పోతుల శ్రీనివాస్, మాజీ పట్టణ ఎస్సీ సెల్ అధ్యక్షులు చిలువేరు రాజమౌళి, మాజీ పట్టణ ఎస్టీ సెల్ అధ్యక్షులు లోనికి అంజి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు గొట్టే ప్రభుదాస్, కొత్తూరి సాగర్,మడిపెల్లి అశోక్,చెంచల శ్రీనివాస్, అకినపెల్లి మహేందర్,గుల్లీ సమ్మయ్య, సింగిరెడ్డి రంజిత్ రెడ్డి,మడికొండ తిరుపతి రెడ్డి,అమ్మ సంపత్, కోరపెల్లి శ్రీను,రొమాల రాజ్కుమార్,బోళ్ళ కుమార్, లింగంపల్లి లింగారావు , యూత్ కాంగ్రెస్ నాయకులు, NSUI వివిధ అనుబంధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు

ప్రజా ప్రతినిధులా! రౌడీలా? ఉద్యమ నాయకులపై పిడి గుద్దుల వర్షం

అరెస్టు చేసిన బిఎల్ టీయూ, నాయకులను వెంటనే విడుదల చేయాలి.. బిఎల్‌టియు రాష్ట్ర అధ్యక్షులు సిరిగాద సిద్ధిరాములు

కామారెడ్డి జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 7 (వాయిస్ టుడే): కామారెడ్డి జిల్లా కేంద్రంలో ఉన్నది ప్రజాప్రతినిధులా, రౌడీలా అని బి ఎల్ టి యు రాష్ట్ర అధ్యక్షులు సిరిగాద సిద్ధిరాములు అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కామారెడ్డి జిల్లా కేంద్రంలో శనివారం ,బి,ఆర్,యస్, ప్రభుత్వం మంత్రి కే,టీ,ఆర్, మీటింగ్ లో బీడీ కార్మికులకు గడిచిన రెండు అసెంబ్లీ ఎన్నికలలో 2016/-ల జీవన భృతి ఇస్తామని నేటికి ఇవ్వలేదు, ఎలాంటి షరతులు లేకుండా ప్రతి ఒక్కరికి 2016,/-ల జీవన భృతి ఇవ్వాలని, అర్హులైన నిరుపేద కు డబుల్ బెడ్ రూం లు ఇవ్వాలని, డిమాండ్ చేస్తూ బి ఎల్ టి యు సంఘం ఆద్వర్యంలో వివిధ రూపంలో ఆందోళన చేయడం జరిగిందని, ప్రభుత్వం నేటికీ ఇచ్చిన మాటలు అమలు చేయనందునే, ఈ రోజు, బిఎల్ టీయూ, నాయకులు యం, అంజనేయులు, వడ్ల సాయికృష్ణ ఆద్వర్యంలో పేదలు, బీడీ కార్మికులు, మీటింగ్ లో ప్లెకార్డులతో నిరసన వ్యక్తం చేశారు, దీనికి ప్రభుత్వం, మంత్రి కేటీ,ఆర్, సమదానం చెప్పకుండా, బిఆర్ఎస్ నాయకులు రౌడీలతో, పోలీసుల తో ఉద్యమ నాయకులను స్థానిక డీఎస్పీ సైతం పిడి గుద్దులు గుద్దడం ఏమిటని బిఎల్టియూ రాష్ట్ర అధ్యక్షులు సిరిగాద సిద్ధిరాములు అన్నారు. ప్రభుత్వం ఇచ్చన మాటలను, అమలు చేయని ప్రభుత్వం మీటింగ్ లో నిరసన వ్యక్తం చేయడం నేరంగా పరిగణిస్తూ, అక్రమ అరెస్టులు చేయడాన్ని చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కామారెడ్డి జిల్లా కేంద్రంలో కాలేజీ గ్రౌండ్లో టిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల సమావేశానికి ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ వస్తున్నారని తెలిసి ఆ సమావేశానికి బిఎల్ఎఫ్ రాష్ట్ర నాయకులు ముద్ర కోల ఆంజనేయులు వడ్ల సాయికృష్ణ, స్థానిక నాయకురాళ్లు స్వప్న, గంగమణి, మాల లక్ష్మి, శ్యామల, రేణుకా, రజిత, తదితర నాయకులు వెళ్లి సభలో బీడీ కార్మికుల జీవన భృతి కట్ ఆఫ్ డేట్ ను ఎత్తివేయాలని, జిల్లా కేంద్రంలో డబల్ బెడ్ రూమ్ లను అర్హులకే పంపిణీ చేయాలంటూ నిరసన తెలిపారు. వారి సమావేశానికి అంతరాయం కలిగితే అరెస్టు చేయాలి కానీ దాడి చేయడం ఏమిటని కామారెడ్డి జిల్లాలో బిఆర్ఎస్ నాయకులు రౌడీలా వ్యవహరిస్తూ, పోలీసులను బానిసలుగా చేసుకొని పోలీసులతో సైతం కొట్టిస్తున్నారని ఆరోపించారు. ఇప్పటికైనా టిఆర్ఎస్ నాయకులు తమ పద్ధతి మార్చుకోవాలని పేదల పక్షాన పోరాడే నాయకులను కొట్టడం సరైన పద్ధతి కాదన్నారు. అరెస్టు చేసిన బిఎల్ టీయూ, నాయకులు ఆంజనేయులు, వడ్ల సాయికృష్ణ లను విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

గొర్రెల పంపిణీకి నిదులు కేటాయించాలి

జీఎంపీఎస్ జిల్లా కార్యదర్శి కాల్వ సురేష్

కరీంనగర్ అక్టోబర్ 07(వాయిస్ టుడే): గొర్రెల పంపిణీకి నిధులు కేటాయించి వేగవంతం చేయాలని ఈనెల 9వ తేదీన రాష్ట్ర పశు సంవర్ధక శాఖ కార్యాలయం (హైదరాబాద్) ముట్టడి కార్యక్రమం చేపట్టినట్లు గొర్రెలు మేకల పెంపకదారుల సంఘం (జీఎంపీఎస్) జిల్లా ప్రధాన కార్యదర్శి కాల్వ సురేష్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా సుమారు 10 వేల యూనిట్ల గొర్రెల పంపిణీ చేయాల్సి ఉండగా 4 వేల మంది యాదవ, కురుమలు 25 శాతం వాటాను చెల్లించి ఎదురు చూస్తున్నారని అని, రెండో విడత ప్రారంభం చేసి 5 నెలలు గడుస్తున్నా ఇప్పటివరకు కేవలం 6 వందల మంది లబ్ధిదారులకు మాత్రమే గొర్రెల పంపిణీ చేశారని, మిగిలిన వారికి గొర్రెలు ఇస్తారా? లేదా? అని గొల్ల కురుమలకు అనుమానం కలుగుతుందని అన్నారు. అప్పులు తెచ్చి గొల్ల కురుమలు డీడీ లు చెల్లిస్తున్నారని వాపోయారు. గత అనుభవాల దృష్ట్యా మొదటి విడతలో డీడీ లు చెల్లించిన వారికి గొర్రెల పంపిణీకి 3 నుంచి 4 సంవత్సరాల కాలం పట్టిందని గుర్తు చేశారు. నిధుల కొరత వల్ల ఆలస్యంగా పంపిణీ జరుగుతుందని, వెంటనే రాష్ట్ర ప్రభుత్వం జిల్లాకు నిధులు మంజూరు చేసి నగదు బదిలీ ద్వారా పథకం అమలు చేసి గొర్రెల పంపిణీ చేపట్టాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ఎన్నికల నియమావళి అమలులోకి వచ్చిన తర్వాత నిధులు మంజూరు చేసే అవకాశం లేదని వేంటనే తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ హైదరాబాద్ డైరెక్టర్ కార్యాలయ ముట్టడి కార్యక్రమానికి పిలుపునివ్వడం జరిగిందని తెలిపారు. ఈనెల 9న మాసబ్ ట్యాంక్ వద్ద ఉన్న రాష్ట్ర పశుసంవర్ధక శాఖ డైరెక్టర్ కార్యాలయానికి పెద్ద సంఖ్యలో యాదవ, కురుమలు, ప్రాథమిక గొర్రెల పెంపకదారుల సహకార సంఘాల సభ్యులు అధిక సంఖ్యలో జిల్లా నుంచి తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు పొనగాని మహేష్, మెండ శంకర్, తమ్మనవేణి ఓదెలు, వేల్పుల సంతోష్, పోలం అనిల్ తదితరులు పాల్గొన్నారు.

ముందస్తు అరెస్టులు దేనికి నిదర్శనం?

ఎంసీపిఐయు పార్టీ జిల్లా కార్యదర్శి జబ్బర్ నాయక్

కామారెడ్డి జిల్లా ప్రతినిధి, ఆగస్టు 7 (వాయిస్ టుడే): కామారెడ్డి జిల్లా కేంద్రంలో ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ వస్తున్న సందర్భంగా వామపక్ష కమ్యూనిస్టు పార్టీ నాయకులను ముందస్తుగా అరెస్టు చేయడం సిగ్గుచేటు అనీ ఎం సి పి ఐ యు పార్టీ జిల్లా కార్యదర్శ మాలవత్ జబ్బర్ నాయక్ అన్నారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్లో బేటాయించి నిరసన వ్యక్తం చేశారు. ప్రజా సమస్యల పరిష్కరించకుండా చేసిన అవినీతిని కప్పిపుచ్చు కోవడానికి ప్రశ్నించే గొంతుకను నోకడమేనని ప్రజల హక్కులను కాలరాస్తున్న టిఆర్ఎస్ ప్రభుత్వానికి చర్మ గీతం పాడాల్సిన రోజులు దగ్గరపడ్డాయని అన్నారు. వాస్తవంగా ఏ అవినీతి చేయకుండా సభలు సమావేశం నిర్వహిస్తుంటే, ఈ ముందస్తు అరెస్టులు దేనికి అన్నారు. ఈ ముందస్తు అరెస్టులు ఓటమి కి నాంది అని హితువు పలికారు. అరెస్ట్ అయిన వారిలో జిల్లా కమిటీ సభ్యులు కోర్స్ నర్సింలు, లింగం, జంగయ్య, ఆరే రాజయ్య, షాకీర్ తదితరులు ఉన్నారు.

రిలే దీక్షలు చేపట్టిన ఆశ కార్యకర్తలు

కరీంనగర్ అక్టోబర్ 07(వాయిస్ టుడే): జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట సమ్మె శిభిరంలో ఆశ సమ్మె 13వ రోజు జిల్లా రీలే దీక్షలు చేపట్టారు. దీక్షలను ప్రారంభించిన సీఐటీయూ జిల్లా అధ్యక్షులు గీట్ల ముకుంద రెడ్డి మాట్లాడుతూ..ఆశా కార్యకర్తలకు కేటీఆర్ షాద్ నగర్, హనుమకొండ సభలో దేశంలో అందరికంటే ఎక్కువగా జీతాలు ఇచ్చేది మేమే అని అబద్దాలు ఆడుతున్నారు అని విమర్శించారు. 9 సంవత్సరాల క్రితం కేసిఆర్ ఇచ్చిన హామీని నెరవేర్చకపోవడం వల్ల ఈ సమ్మె జరుగుతుందని విషయం గ్రహించాలని హెచ్చరించారు. తన మాటల్ని వెంటనే వెనక్కి తీసుకోవాలి లేకపోతే రాష్ట్రవ్యాప్తంగా కేటీఆర్ పర్యటనను, మంత్రుల పర్యటనలను ఎక్కడికక్కడ అడ్డుకుంటామని హెచ్చరించారు. పోలీసులు రాజకీయ పార్టీ నాయకులుగా వ్యవహరించకుండా ప్రభుత్వ అధికారులుగా ప్రజా సేవకులుగా పని చేయాలని తెలియజేశారు. ఆశా కార్యకర్తలు ఎర్రజెండా కింద విజయం సాధించే వరకు సమ్మె జరుగుతోందని తెలిపారు. ఆశ కార్యకర్తల కూడా ఐఆర్, పీఆర్సీ, సెలవులు, పెండింగ్ బిల్లులు, ఫిక్స్ వేతనం వచ్చే వరకు సమ్మె చేస్తామని తెలిపారు. ప్రభుత్వం వెంటనే చర్చించి నిర్ణయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి మారెళ్ల శ్రీలత, జిల్లా అధ్యక్షులు శారద ,నాయకులు పద్మ, శోభ, విజయ లక్ష్మి, రాజమణి, లలిత, శైలజ, పద్మ, శోభ, రజియా, లక్ష్మి, శంకరమ్మ, పరిమిత, స్వరూప, లక్ష్మి, సదాలక్ష్మి, సరోజన, సుహాసిని, లత తదితరులు పాల్గొన్నారు.

ఆశా వర్కర్ల నిరవధిక సమ్మెకు సంఘీభావం తెలిపిన బిజెపి నాయకులు

నిర్మల్ బ్యూరో (వాయిస్ టుడే) అక్టోబర్ 07: ఈరోజు సోన్ మండల కేంద్రంలో ఆశా వర్కర్ల నిరవధిక సమ్మెకు సంఘీభావం తెలపడం జరిగింది. వారి యొక్క న్యాయమైన డిమాండ్లను నెరవేర్చమని బిజెపి నాయకులు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో హరీష్ రెడ్డి గారు, మార గంగారెడ్డి, నవీన్, మహిపాల్ రెడ్డి, డాక్టర్ నరేష్, లింగన్న సార్, మేకల అశోక్, బాలకృష్ణ, కంతి రవి, గడ్డం నర్సయ్య, హైమద్, మేకల మల్లేష్ యాదవ్, జంగిలి రాకేష్ సాగర్, సురేష్, తదితరులు పాల్గొనడం జరిగింది.

సేవాగుణ సంపన్నుడు అభిమన్యు రెడ్డి

ఇదిగానిపల్లి గ్రామంలో పాఠశాల అదనపు గదుల ఏర్పాటు.

అదనపు గదులను ప్రారంభించిన ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి.

వాయిస్ టుడే జడ్చర్ల: రాజాపూర్ మండల్ సమాజ సేవలో రాణిస్తూ.. పలు సేవా కార్యక్రమాలు చేస్తూ తనదైన శైలిలో రాణిస్తూ పలువురి మన్ననలు పొందుతున్నారు జడ్చర్ల భారత రాష్ట్ర సమితి యువ నాయకులు చించోడు అభిమన్యు రెడ్డి. అంత్యక్రియలకు, పెళ్లిళ్లకు ఆర్థిక సహాయాలు చేయడమే కాకుండా వికలాంగులకు ద్విచక్ర వాహనాలు అందించడమే కాకుండా. పలు ఆలయాల నిర్మాణానికి చేయూతనిస్తూ సేవాగుణ సంపన్నుడు అభిమన్యుడు అని పేరు తెచ్చుకున్న అభిమన్యుడు తాజాగా రెండు పాఠశాల అదనపు గదులకు శ్రీకారం చుట్టారు. రాజాపూర్ మండలం ఇదిగానిపల్లి గ్రామంలో గల పాఠశాల విద్యార్థులు పాఠశాల అదనపు గదులు లేక విద్యాభ్యాసానికి ఇబ్బందులు పడుతున్నారని ఆ గ్రామానికి చెందిన కొందరు అభిమన్యుని దృష్టికి తీసుకు వెళ్లడంతో స్పందించిన ఆయన రెండు అదనపు పాఠశాల గదుల నిర్మాణానికి ముందుకు వచ్చారు. తన నాయినమ్మ రేణుకాదేవి జ్ఞాపకార్థంతో ఏర్పాటు చేసిన రెండు పాఠశాల అదనపు గదులను శనివారం జడ్చర్ల శాసనసభ్యులు లక్ష్మారెడ్డి చేత ప్రారంభించారు. అడగగానే పాఠశాల అదనపు గదులను నిర్మించి ఇచ్చిన దాత అభిమన్యు రెడ్డికి పాఠశాల ఉపాధ్యాయులతో పాటు విద్యార్థులు అభిమన్యు రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఆ భగవంతుని కృప ఉన్నన్ని రోజులు సేవా కార్యక్రమాలు చేస్తూనే ఉంటానని, సేవ చేయడంలో ఉన్న సంతృప్తి మరెందులోనూ ఉండదని ఈ సందర్భంగా చించోడు అభిమన్యు రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ఎస్ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

20 ఏళ్లగా కష్టపడ్డా ఫలితంగా కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎల్ల



ముస్తాబాద్ అక్టోబర్ .07 (వాయిస్ టుడే ప్రతినిధి): ముస్తాబాద్ మండలంలోని గూడెం గ్రామానికి చెందిన లింగం పల్లి ఏళ్ళాగౌడ్ , రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా ఎన్నుకోవడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీకి 20 ఏళ్లుగా కష్టపడి పనిచేస్తున్నాను నాకు పదవి ఇచ్చి గౌరవించినందుకు మాజీ పార్లమెంట్ సభ్యులు పొన్నం ప్రభాకర్ గౌడ్ గారికి జిల్లా అధ్యక్షులు ఆది శ్రీనివాస్ గారికి మరియు సిరిసిల్ల నియోజకవర్గ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి గారికి ముస్తాబాద్ మండల అధ్యక్షులు ఏళ్ల బాల్ రెడ్డి గారికి ప్రత్యేక ధన్యవాదాలు పార్టీని మరింత బలోపేతం చేస్తూ రాబోయే ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేస్తానని అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు బుర్ర రాములు గౌడ్ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు తలారి నర్సింలు గూడెం గ్రామ శాఖ అధ్యక్షులు సడిమల బాలయ్య కొండాపూర్ గ్రామ శాఖ అధ్యక్షులు గాంతరాజు సీనియర్ నాయకులు వెల్మల రామిరెడ్డి ఉచ్చిడి బాల్ రెడ్డి రామస్వామి పల్నాటి వెంకటి తదితరులు పాల్గొన్నారు.